తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | పెద్దపల్లి | జగిత్యాల
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం
05 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :



# గణేష్ నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సంబంధిత అధికారులతో గణేష్ నిమజ్జనం పై సమీక్ష సమావేశం : జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి .వాణిశ్రీ

**పెద్దపల్లి,సెప్టెంబర్ 04(జనంసాక్షి) :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ,, ప్రోగ్రాం అధికారులు దృశ్యమాద్యం (విర్చువల్) ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో గణేష్ నిమజ్జనం సంసిద్ధత మరియు వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ రామగుండంలో గోదావరిఖని బ్రిడ్జ్ మరియు గోదావరిఖని చౌరస్తా, అంతర్గాం మండలంలో గోలివాడ, పెద్దపల్లిలో ఎల్లమ్మ చెరువు, సుల్తానాబాద్, మంథని ల యందు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసుటకు సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగినది అని అన్నారు. సంబంధిత వైద్యాధికారులు ఈ శిబిరంలలో తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు వారి వారి కార్యక్రమాలను సమీక్షించి ఇంకా మెరుగు పరచడానికి సూచనలు చేశారు. అన్ని జ్వరం కేసులకు డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు చేయాలని, అందులో పాజిటివ్ వచ్చిన వారి శాంపిల్స్ ను ఏలీసా టెస్ట్ కొరకు టి -హబ్ కు పంపించి, నిర్ధారించిన తరువతా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసు నిర్ధారణ అయిన ఇంటి చుట్టు ప్రక్కల 50 ఇండ్లలో ఫీవర్ సర్వే చేయాలని, లార్వా బ్రీడింగ్ సోర్సెస్ గుర్తించి తొలగించాలని అని అన్నారు. దోమలు పెరగకుండా కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. బి.శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్ మరియు వైద్య అధికారులు పాల్గొన్నారు.





# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ అలం..

**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎసిపి శ్రీనివాస్ జి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్ లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందికి, పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కరెంట్ ఏఈలు, మేనేజర్ జి రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి,సెప్టెంబర్ 04(జనంసాక్షి) : వినాయక నవరాత్రులను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 61 అడుగుల భారీ మట్టి గణపతిని అలాగే పట్టణంలోని టీచర్స్ కాలని, భూంనగర్, ఆర్యవైశ్య భవనం, స్వర్ణకార సంఘం, తిలక్ నగర్, జ్యోతినగర్, సుభాష్ నగర్, శ్రీ చైత్యన కాలని, రంగంపల్లి మరియు పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టి ఓ దేవేందర్ పదోన్నతి .. పదవీ విరమణ సన్మాన మహోత్సవం

## టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** గురువారం రోజు అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ దేవేందర్ పదవి విరమణ సన్మాన మహోత్సవము టీఎన్జీఓ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సన్మాన మహోత్సవం ను ఉద్దేశించి టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...మన ప్రియమైన సబ్ ట్రెజరీ ఆఫీసర్ దేవేందర్ 39 సంవత్సరాల సేవా ప్రయాణం ముగించుకుని, పదవీ విరమణ రోజు ఎప్పుడెప్పుడు వస్తుందా అని నరాలు తెగే ఉత్కంఠతో ఎదురుచూచి అసిస్టెంట్ ట్రెజరర్ ఆఫీసర్ గా పదోన్నతి హోదా పొంది, గౌరవప్రదంగా రిటైర్ అవుతున్నారు. ఇది ఆయన కృషి, నిజాయితీ, అంకితభావానికి ప్రభుత్వం ఇచ్చిన గౌరవ పట్టం అన్నారు. జీవితంలో హోదాలు శాశ్వతం కావు, కానీ మనం ఉద్యోగిగా చేసిన సేవలు, మంచి పనులు పేరు మాత్రం శాశ్వతంగా చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. దేవేందర్ తన సహోద్యోగులందరినీ మెప్పించారు. ట్రెజరీ ఉద్యోగిగా జన్మించడం అంటే అదృష్టం, ఎందుకంటే జీతాలు ఇచ్చి జీవితాలను కాపాడే బాధ్యత ఈ శాఖకు లభించింది. అలాంటి గొప్ప శాఖలో పనిచేసి, చివరికి పదోన్నతి పొంది పదవీ విరమణ పొందడం నిజంగా గర్వకారణం ఈ సందర్భంగా, తెలంగాణ ఎన్జీవోల సంఘం తెలంగాణ గెజిటెడ్ అధికారుల తరపున, ఎంప్లాయిస్ జేఏసీ తరపున దేవేందర్ కి శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, బొంకూరు శంకర్, సంగం లక్ష్మణరావు, డాక్టర్ అరవింద్ రెడ్డి, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, ట్రెజరీ ఉద్యోగులు, వివిధ డిపార్ట్మెంట్ల సంఘం అధ్యక్ష , కార్యదర్శులు, పెన్షనర్లు అధిక సంఖ్య లో పాల్గొని పదవి విరమణ సన్మాన మహోత్సవాన్ని విజయవంతం చేశారు.




# జనం సాక్షి కథనానికి స్పందన..

## బిక్నూర్ గురుకులంలో చిరుత కాదు దుప్పి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (సీవోఈ) లో సంచారించింది చిరుత పులి కాదని, దుప్పి అని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లి"గురుకులాల్లో ఎలుకల కలకలం బిక్నూర్ గురుకులలో చిరుత పులి"లి సంచరించిందని జనం సాక్షి దిన పత్రికలో వచ్చిన కథనంతో ప్రిన్సిపాల్ రఘు స్పందించడంతో తాను గురుకుల పాఠశాలకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై హాస్టల్ ప్రిన్సిపల్ తో మాట్లాడి, సీసీ కెమెరా ఫుటేజ్ లను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే పూర్తిగా హాస్టల్ ఆవరణ కూడా చెట్లు, పొదలతో నిండిపోయిందని గమనించి, హాస్టల్ చైర్మన్ నిమ్మ సాయి కుమార్ తో కూడా మాట్లాడడం జరిగిందన్నారు. గురుకులంలో ఏదైనా సమస్య ఉంటే చైర్మన్ కు చెప్పవలసిందిగా ప్రిన్సిపల్ కు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాజు, శంకర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తుగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



**వీణవంక సెప్టెంబర్ 4 (జనం సాక్షి)** వీణవంక ప్రభుత్వజూనియర్ కళాశాల వీణవంకలో గురువారం రోజున ముందస్తుగా జాతీయఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడమైనది ఇందు లోభాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క జయంతి గురించి విద్యార్థులకు తన యొక్క సేవల గురించి విద్యార్థులకు పలు విషయాల గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కే.రాజిరెడ్డి అధ్యక్షత సమావేశం నిర్వహించనైనది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభవిష్యత్ తరగతి గదిలో నిర్మాణం జరుగుతుందని విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి సమయపాలన పాటించాలని అభివృద్ధి దిశలో పయనించాలని కోరారు. తాను కొవ్వొత్తి లాగా కరిగి విద్యార్థుల జీవితాలలో విజ్ఞాన మనే వెలుగు నింపే వారే ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులందరికీ విద్యార్థులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకుడు రామ్మోహన్,అధ్యాపకులు సిహెచ్ భాస్కర్,కత్తెరశాల,సుమలత కల్పన,కరుణ,జైపాల్ రెడ్డి తోపాటు విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హమాలి యూనియన్ సిఐటియు జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయండి



**వీణవంక సెప్టెంబర్ 4(జనం సాక్షి)** వీణవంక మండలంలోని అన్ని గ్రామాల హమాలీల విస్తృత జనరల్ బాడీ సమావేశం వీణవంక మండల కేంద్రంలోని బీరన్న దేవాలయం వద్ద గురువారం రోజున సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు ఆల్ మండల్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్,సిపిఎం పార్టీ మండల ఇంచార్జ్ సుంకరి సంపత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు తీసుకువస్తుంది అదేవిధంగా దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచేసే నాలుగు లేబర్ కోట్లు తీసుకురావడం జరిగింది ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19, 21,21, 24, 29, కి విరుద్ధమైనది కోడ్స్ అమలు జరిగుతే కార్మిక సంఘాలు ఏర్పాటు అప్రతరం అవుతుంది కార్మికుల సమిష్టి బైరా సారాలు శక్తి నిర్వీర్యం చేయబడుతుంది ఉద్యోగ ఉపాధి భద్రత కోల్పోతారు కార్మిక శాఖ కూడా నిరీక్షణ విరియం చేయబడుతుంది కావున పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని పనిభారం తగ్గించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని ఈ మహాసభలలో చర్చించి రాబోయే రెండు సంవత్సరాల కాలంలో పోరాటాలను రూపొందించుకోవలని వీణవంక మండలం హమాలి యూనియన్ కమిటీ వేసుకోవడం జరిగింది. ఈ కమిటీలో ఆల్ మండల్ హమాలి యూనియన్ మండల అధ్యక్షులుగా గుంపుల సంపత్,ప్రధాన కార్యదర్శిగా తడిగొప్పుల రాజయ్య, ఉపాధ్యక్షులు మెదుదుల శంకర్, ఉపాధ్యక్షులుగా పోతరవేణ రవీందర్, కోశాధికారిగా మర్రి రవీందర్,సహాయ కార్యదర్శిగా ఎజ్జు లక్ష్మయ్య,బండి శ్రీనివాస్,సోషల్ మీడియా యార రమేష్, ప్రచార కార్యదర్శిగా బండి ఐలయ్య,మడికొండ లక్ష్మయ్య, మండలం నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు వారికి పిల్లి రవి యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** : పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జేకే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్‌ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై సంస్థ సీఅండ్ఎండీ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలిపారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగును అందుకోవటం విశేషమన్నారు.. 20గనులకు 3స్టార్ రేటింగ్ లభించిందన్నారు.. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషమన్నారు.

## ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి పూజలు చేసిన కలెక్టర్, సీ.పీ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04 (జనం సాక్షి)** :వినాయక చవితి వేడుకల్లో భాగం గా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం (కలెక్టరేట్) లో ప్రతిష్ఠించిన వినాయకుడికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారు లు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించి, అన్నదానం నిర్వహించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. గురువారం నాటి పూజలలో జిల్లా పాలనాధికారి, సీ.పీ, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## యూరియా పక్కదారి పట్టిస్తే ఖబర్దార్

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరిక



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04 (జనం సాక్షి)** జిల్లా వ్యాప్తంగా యూరియా ఎరువు లను పక్కదారి పట్టిస్తే ఖబర్దార్ అని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి హెచ్చరించారు. ఆలా యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల పంపిణీ తీరుతెన్నుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది యూరియా ఎరువులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పలువురు స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, అలాంటివారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని, రైతుల అవసరాలకు పూర్తి స్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో 70 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వచ్చే యాసంగి సీజన్ లో కూడా ఎరువుల కొరత తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పల్లె దవాఖానా, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. పల్లెదవాఖాన ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని, వ్యాక్సినేషన్ ను నూటికి నూరు శాతం అమలయ్యేలా చూడాలన్నారు. డెంగ్యు, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమల నివారణ కోసం ఫాగింగ్, స్ప్రే జరిపించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో నిరుపయోగంగా మారిన టాయిలెట్ స్థానంలో కొత్త టాయిలెట్ మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టకపోవడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. చిన్నారులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**రాయికల్ సెప్టెంబర్ 4(జనం సాక్షి)**:రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ముందుగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జే తిరుపతి రావు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల సమర్పించి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ జె వేణుగోపాలరావు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎల్లప్పుడు ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వినాలి ఉపాధ్యాయులను గౌరవించాలని తెలియజేశారు. సమాజంలో ఉన్న అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయుడైన అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ గొప్పతనం వివరించే పాటల మీద నృత్యాలు ,గేయం పాడుతూ అందరిని అలరించారు. అనంతరం విద్యార్థులు వివిధ భాషలలో ఉపాధ్యాయ దినోత్సవం గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల డైరెక్టర్ కి ప్రిన్సిపాల్ కి సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు వారి వారి తరగతి ఆచార్యులకు పుష్పగుచ్ఛం, శాలువా స్వీటు మరియు బహుమతి అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**వీణవంక సెప్టెంబర్ 4 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీణవంకలో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువా లతో ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడేనని అభివర్ణించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యా బుద్ధులు నేర్పడం తమకు దేవుడిచ్చిన వరంగా భావిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు,ఉపన్యాసాలు,పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బచపన్ పాఠశాలలో ఓనమ్, ఉపాధ్యాయ దినోత్సవం



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెం బర్ 04 (జనం సాక్షి) :** పట్టణములోని బచపన్ పాఠ శాలలో గురువారం ఉపాధ్యా య దినోత్సవం, ఓనం పండుగ సందర్భంగా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హెచ్ఎం సుధారాణి హాజరై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. గురువుల గొప్పతనం గురించి వివరిస్తూ, ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థిగా ఉంటూ, తన విద్యార్థుల ఎదుగుదలలో తమ ఎదుగుదలను చూస్తూ, కొవ్వొత్తిలా కరుగు తూ చుట్టుపక్కల వెలుతురు పంచుతూ, ఎలాంటి స్వార్థం లేకుండా విధుల్ని నిర్వహించడం కేవలం ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గొప్ప అదృష్టంగా అభివర్ణించారు. అలాగే ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అలాగే పాఠశాలలో ఓనమ్ పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నసీమా బేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, అనుషా, మాధవి, సంధ్యా, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం అధికారిగా నిర్వహించాలి



**కథలాపూర్,సెప్టెంబర్ 4 జనం సాక్షి)** కథలాపూర్ మండలంలో సిరికొండ గ్రామంలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 రోజున తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలని కోరుతూ గురువారం రోజున కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో విఘ్నేషునికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రప్రభుత్వానికి మనసు ,బుద్ధి ప్రసాదించాలని, ప్రభుత్వమే జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల్లో ,ఊరూరా విమోచన దినోత్సవ వేడుకలు జరపాలని విఘ్ననాయకుణ్ణి వేడుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ విమోచన కోసం ఎంతోమంది అమరులయ్యారని, ఆత్మశాంతి కోసమైనా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించా లన్నారు. ఆగస్టు 15,1947 న భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి 13 నెలలవరకు హైదరాబాద్ కు స్వాతంత్ర్యం రాలేదని, ఆనాటి ఉప ప్రధాని, ఉక్కుమనిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ ద్వారా సెప్టెంబర్ 17,1948 రోజున విమోచన జరిగి భారతావని లో కలిసిందన్నారు. ప్రతి ఒక్కరు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కాసోజి ప్రశాంత్,గాంధారి శ్రీనివాస్,మల్యాల మారుతి,కాసోజి ప్రతాప్,శ్యామ్ సుందర్,అఖిల్,అజయ్,రాజు,రిషి,అభిరాం పాల్గొన్నారు.

# గురువు కృషి వెలకట్టలేనిది

## సరస్వతి శిశుమందిర్ అధ్యక్షులు బిజ్జారపు మురళి



**మెట్ పల్లి,సెప్టెంబర్ 4,(జనం సాక్షి)**గురువుల కృషి వెలకట్టలేనిదని,మన జీవితంలో ఉన్నత స్థానాన్ని గురువుకు ఇస్తామని సరస్వతి శిశుమందిర్ అధ్యక్షులు బిజ్జరపు మురళి ఈ సందర్భంగా పేర్కొన్నారు.సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ లో గురువారం ముందస్తు గా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్ పల్లి వెండి,బంగారు వర్తక సంఘం అధ్యక్షులు బిజ్జారపు నవీన్ హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని, అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అదే విధంగా శిశుమందిర్ గౌరవ అధ్యక్షులు పోహర్ తుక్కారాం మాట్లాడుతూ సమాజంలో గురువుకు ఉన్న స్థానం చాలా గొప్పదని,'గు' అంటే చీకటి,'రు' అంటే పోగొట్టే అర్థం అన్నారు.మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అని కొనియాడారు.కార్యక్రమంలో భాగంగా ఆచార్య వేషధారణలో విద్యార్థులు పాఠాలు బోధించారు.అలాగే మాతాజి(ఉపాధ్యాయిని)లను,విద్యార్థినీ విద్యార్థులు సత్కరించి, బహుమతులు అందచేశారు.ఈకార్యక్రమంలో సరస్వతి శిశుమందిర్ కార్యదర్శి గాజంగి రామకృష్ణ,సహాయ కార్యదర్శి బచ్చు రవితేజ,మాతాజి లు లావణ్య,పూజిత,రష్మిత,మమత, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పడాల అజయ్ గౌడ్



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనం సాక్షి) :**గురు వారం ,మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పం చుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ పర్యటించి,మద్దికుంట గ్రామంలో గౌడ సంఘం భూ సరిహద్దు సమస్య పై రెవెన్యూ అధికారులతో సమావేశమై చర్చించారు. రెండు గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలు లేకుండా త్వరితగతిన సర్వే చేయాలని అధికారులను కోరారు. తహసీల్దార్ బషీ రుద్దీన్,సర్వే నిర్వహించి బౌండరీ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని గౌడ సంఘం నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర కుమార్ గౌడ్ కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పడాల అజయ్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ ప్రముఖులతో కలిసి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా పడాల అజయ్ మాట్లాడుతూ గణనాథుడి దీవెనలు మన సుల్తానాబాద్ రూరల్ మండల గ్రామాల ప్రజలపై ఉండాలని, వరకు దాదాపుగా సుల్తానాబాద్ రూరల్ మండల గ్రామాలలో కొలువైన వినాయక మండపాలను దర్శించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:నోముల రాజిరెడ్డి ,మాజీ సర్పంచ్ కోటగిరి విజేందర్ గౌడ్, గట్టేపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మూల సత్యం గౌడ్,నీరుకుల్ల గ్రామ శాఖ అధ్యక్షులు కోటగిరి అల్లీపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాకేష్, మల్లయ్య, మాజీ ఎంపీటీసీ మల్లయ్య , మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, మహిళా భక్తులు, భాస్కర్ గౌడ్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్ లో ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఘనంగా సన్మానం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి) :** గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గణనాథుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావును ఆర్యవైశ్య సంఘం నాయకులు , మహిళలు శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ ఎంపీటీసీ పన్నాల రాములు, కొమురవెల్లి భాస్కర్, కొమురవెల్లి రామ్మూర్తి, తో పాటు చకిలం మారుతి, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు,నాయకులు ఉన్నారు.

## వివేకానంద విద్యా సంస్థలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి) :** గురువారం పట్టణంలోని వివేకానంద పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయు వేషధారణతో అలరించుకొని విద్యార్థులకు పలు పాఠ్యాంశాలు బోధించారు.ఈ సందర్భంగా వివేకానంద విద్యా సంస్థల డైరెక్టర్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థులకు ఎనలేని సేవ చేయడం వలన వారి పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాధినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో శిఖరాలను అవరోధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్, డైరెక్టర్ భూసారపు రవీందర్, డైరెక్టర్ ఉమారాణి,పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత ,సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.కె ఇక్బాల్ ,అధ్యాపక బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన వేడుకలు,శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి)** : శాంతియుత వాతావంణంలో విఘ్నేశ్వరుడి నిమజ్జనవేడుకలు నిర్వహించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు విఘ్నేశ్వరుని ఘాటును స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మున్సిపల్ పరిధి తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విఘ్నేశ్వరుడి మంటపాలా నిర్వాహకులు శాంతియుతంగా తమ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించి ఎలాంటి గొడవలకు తావు లేకుండా మధ్యాని కి దూరంగా ఉండి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ తీగలను గమనిస్తూ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా క్రమ పద్ధతిన చక్కటి వాతావరణం లో భజనలతో ర్యాలీలు నిర్వహించాలని అంతేకాకుండా, గొడవలకు ఎవరు తావు ఇవ్వవద్దని నిర్దేశించిన సమయంలో విగ్రహాలను మండపాల నుంచి తరలించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి సమీప చెరువుకు తరలి వెళ్లి త్వరితగతిన నిమజ్జనం చేపట్టాలని సూచించారు. చెరువు కట్ట వద్ద అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ తోపాటు వైద్యము మంచినీటి సదుపాయం అందుబాటులో ఉంటాయని అలాగే చెరువు సమీపాన గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్ ను ఏర్పాటు చేశామని కట్టపై భారీ కేట్లు ఏర్పాటు చేస్తున్నామని చెరువులో సైతం గజ ఈత గాళ్ళు అందుబాటులో ఉంటారని చిన్నపిల్లలు వృద్ధులు నిమజ్జనం చేసే సమయంలో విగ్రహాల తో ఉండకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పడాలని సూచించారు. భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని అలాగే మున్సిపల్ సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని ప్రశాంతంగా నిమజ్జనవేడుకలు ముగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ కే డి సి సి బి జిల్లా డైరెక్టర్,శ్రీగిరి శ్రీనివాస్,సీఐ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, పడాల అజయ్ గౌడ్, అమీరి శెట్టి రాజలింగం, పన్నాల రాములు, కుమార్ కిషోర్, మోబిన్, దున్నపోతుల రాజయ్య, మమ్మద్ రఫీక్, దుగ్యాల సంతోష్ రావు, దన్నాయక్,శ్రీనివాసరావు, తొగ్రి కొండప్రభాకర్, గాదాసు రవీందర్, మండల సత్యనారాయణ రెడ్డి, కోట శ్రీనివాస్, న్యాతరి దేవేందర్, మూల సత్యం, వలస నీలయ్య, నోముల శ్రీనివాస్ రెడ్డి, ముస్త్యా ల రవీందర్,ఎస్సై శ్రావణ్ కుమార్,ఏఈ రాజ్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ రాజు, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన రూటును పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



**బోధన్, సెప్టెంబర్ 6 ( జనంసాక్షి )** : బోధన్ లో వినాయక నిమజ్జన రూటును గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ మేరకు నిమజ్జనం జరిగే ప్రదేశాలు అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాల బావి, శక్కర్ నగర్, పసువు వాగు ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వినాయక నిమజ్జనంలో ఎలాంటి అపశృతి జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన రూటులో విద్యుత్ తీగలతో పాటు రహదారులు గుంతల మాయం లేకుండా మొరం వేయించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని అదనపు కలెక్టర్ అంకిత్ కోరారు. ఆయనతో పాటు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డాక్టర్ వాహిని

**మల్లాపూర్, సెప్టెంబర్04 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల హాస్టల్ను ప్రభుత్వ వైద్యాధికారి వాహిని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాహిని వైద్యాధికారి హాస్టల్ లోని వంట గదిని మరియు పరిసరాలను మరియు పరిశుభ్రతను పరిశీలించారు అలాగే అనారోగ్యంతో ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి గోలీలు అందజేశారు వ్యక్తిగత పరిశుభ్రత గురించి కాలానుగుణంగా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రామ్మోహన్ సి హెచ్ ఓఅంజమ్మ ఏఎన్ఎం లక్ష్మీ ప్రియాంక వార్డెన్ఆశాలు మరియు సిబ్బంది పాల్గొన్నారు





## మల్లెపూల సురేష్ గౌడ్‌కు గురుబ్రహ్మ అవార్డు

**ఎడపల్లి, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి )** : పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ హైదరాబాద్ లో శ్రీనివాస రామానుజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గురువారం మాధవి పాఠశాల కరస్పాండెంట్ మల్లెపూల సురేష్ గౌడ్ కు గురుబ్రహ్మ అవార్డును జయ ప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అందించారు. మాధవి పాఠశాల కరస్పాండెంట్ మల్లెపూల సురేష్ గౌడ్ కు అవార్డు రావడం ఎడపల్లి మండలానికి గర్వకారణమని, మున్ముందు మరిన్ని అవార్డులు తీసుకోవాలని మండల ప్రజలు ఆకాంక్షించారు.

## సాలూర మండలంలో పంటనష్టం సర్వే చేపట్టిన అధికారులు



బోధన్, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) : భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల పంట పొలాలను గురువారం వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి పంట నష్టం సర్వే చేపట్టారు. ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వ సహాయం అందే విధంగా నష్టపోయిన వివరాలను పకడ్బందీగా సేకరించడంతో పాటు రైతుల వివరాలను సైతం నమోదు చేసేందుకు పట్టా పాస్ బుక్, బ్యాంకు బుక్కు, ఆధార్ కార్డు తదితర పత్రాలు తీసుకొని నివేదికను రూపొందించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిని కేతావత్ శ్వేత స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టం అందుతుందని శ్వేత అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అపర్ణ, నాయకులు అల్లె రమేష్, రైతులు ఉన్నారు.

# ఈ నెల 8 నుండి జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి) : ఈనెల 8 నుండి సుల్తానాబాద్ జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ 2025 - 26వ పాఠశాలల క్రీడా పోటీలు ఈనెల 10 వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 నుండి 10 వరకు ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు తీర్మానించడం జరిగిందని,8న 14,17 సంవత్సరాల బాలికలకు ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్,9న 14,17 సంవత్సరాల బాలురులకు ఖో ఖో,కబడ్డీ, వాలీ బాల్, 10న బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ పోటీలలో సుల్తానాబాద్,ఓదెల,జూలపల్లి ఎలిగేడు మండలాల జట్లు పాల్గొననున్నాయని, క్రీడాకారులు ఎలిజిబిలిటీ ఫామ్ తో హాజరుకావాలని అన్నారు.ఇతర వివరాల కోసం ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి కార్యదర్శి పి ఈ టి దాసరి రమేష్ 9490 674 874, పి.డి టి. ప్రణయ్ సెల్ నంబర్ లో 9618336976 ను సంప్రదించాలని కోరారు.

# రైతులకు సరిపడా యూరియా అందించాలి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రం లో రైతులకు సరిపడా యూరియా అందించి వారిని ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారీ సునీల్ డిమాండ్ చేశారు. యూరియా అడుగుతే రాజకీయాలు మాట్లాడుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రైతులు వేసిన పంటలను కాపాడుకోవడానికి యూరియా కోసం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం ఇబ్బందులు పడుతుంటే రాజకీయం చేస్తూ రైతులను పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వని దాఖలాలు లేవని, ఈ ప్రభుత్వంలో యూరియా సమస్య ఎందుకు వస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. రైతే రారాజు అంటూ ప్రగల్భాలు పలికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సరియైన సమయంలో రైతులు గుణపాఠం చెపుతారని కడారి సునీల్ హెచ్చరించారు. యూరియా కొరతను వెంటనే ఎత్తివేసి రైతులకు సరిపడా యూరియాను అందించాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలను చేస్తామని కడారి సునీల్ హెచ్చరించారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి) : ఉపాధ్యాయ దినోత్సవాణ్ణి, పుర స్కరించుకొని గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారంఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి సన్మానించారు.అందులో బాగంగా ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్ మాట్లాడుతూ ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే ఋషి.జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.పితృదేవో భవ.ఆచార్య దేవోభవ అన్నారు.సమాజంలో గురువు యొక్క పాత్ర అద్వితమైనదని ప్రతి ఒక్క విద్యార్థి తమఉపాధ్యాయుల సూచనలు పాటించిజీవితంలో అభివృద్ధి చెందాలని సూచించారు.

## గణేష్ నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి)** : విఘ్నేశ్వరుని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని విగ్నేశ్వరుని చూపు ప్రజలందరిపై ఉండాలని, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలక సతీష్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం చిలక సతీష్ పలు వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిలుక సతీష్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్న ప్రజలు నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా శాంతియుతంగా అన్ని వర్గాలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. విగ్నేశ్వరుని దయవల్ల ఇప్పటికి రైతులు అధిక పంటలతో సంతోషంగా ఉన్నారని, వర్షాలతో రైతుల పంట పొలాలు పచ్చని పైరులతో వెలసిల్లుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా పలు వినాయక మండపాల వద్ద చిలుకసతీష్ ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. పలు కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు గడ్డంతదితరులు పాల్గొన్నారు.

## దేశరాజుపల్లి జడ్పీహెచ్ఎస్‌ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



రామడుగు(జనంసాక్షి):రామడుగు మండలం దేశరాజుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సం దర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఏడవ తరగతిలో మ్యాథ్స్ పాఠం వింటున్న విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. ఈ సబ్జెక్టును పిల్లలకు బోధించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో మెళకువలతో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయురాలికి సూచించారు.పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం చిన్న గదిలో నిర్వహిస్తుండడంతో పాఠశాలలో ఖాళీగా ఉన్న విశాలమైన గదికి తక్షణమే మార్చాలని ఆదేశించారు. విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్, షూ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి ఉన్నారు. రామడుగు మండలం దేశరాజుపల్లి "పల్లె దవాఖాన"ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధులతో మాట్లాడి పల్లె దవాఖానా సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని ఆదేశించారు. పల్లెల్లో బీపీ, షుగర్ వంటి వ్యాధులు ఉన్న వారి వివరాలు సేకరించి ఉచిత మందులను ప్రతినెలా అందజేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా ఉన్నారు.

## ఉత్సాహంగా బోధన్ మండల టి.ఎల్.ఎమ్ మేళ

### మేళాను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి

బోధన్, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) : బోధన్ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ) టిఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మండల్ స్థాయి మేళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ, మండలంలో నిర్వహించినటువంటి టిఎల్ఎంను ప్రతిరోజు పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉత్సాహంగా బోధించాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులను మదింపు చేసుకుంటూ విద్యార్థులు అన్ని సామర్థ్యాలు సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బోధన్ మండల స్థాయిలో టిఎల్ఎం మేళ ఉత్తమ టిఎల్ఎం ప్రదర్శించిన వారికి బోధన్ మండల విద్యాధికారి నాగయ్య, కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. తెలుగు సబ్జెక్టులో పెంటాకుర్దు ప్రాథమిక పాఠశాలకు చెందిన గంగాధర్ కు మొదటి బహుమతి, రెండవ బహుమతి బర్దిపూర్ మండల ప్రాథమిక పాఠశాలకు చెందిన రాధకు అందించడం జరిగింది. అలాగే ఇంగ్లీష్ సబ్జెక్టులో మావందికుర్దు ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన హిమబిందుకు ప్రథమ



బహుమతి,, రెండవ బహుమతి మండల ప్రాథమిక పాఠశాల కల్దుర్కికి చెందిన సవితకు అందించారు. గణితంలో మొదటి బహుమతి ఇలియాస్ పాషా గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల క్రిస్టియన్ కాలనీ, రెండవ బహుమతి వాసవి మండల ప్రాథమిక పాఠశాల ఏరాజు పల్లి, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులో మొదటి బహుమతి ఎండి జావిద్ గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల క్రిస్టియన్ కాలనీ, రెండవ బహుమతి కే జ్యోతి ప్రాథమికోన్నత పాఠశాల ఆచనిపల్లి ,ఉర్దూ సబ్జెక్టులో వాజీదున్నిసా గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల క్రిస్టియన్ కాలనీ, నఫీసుల్తానా, రెండో బహుమతి ప్రాథమికోన్నత పాఠశాల సంఘం పాఠశాల బహుమతులు గెలుపొందారు. వీరు జిల్లాస్థాయిలో జరిగే టి.ఎల్.ఏం మేళాలో హాజరు అవుతారని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూర్యకుమార్ ఆరిఫ్ ఉద్దీన్, కాంప్లెక్స్ సెక్రటరీలు, సిఆర్పిలు, మండల ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాలయం ఆవరణ పరిశుభ్రం



గంభీరావుపేట సెప్టెంబర్ 04(జనం సాక్షి):గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు గురువారం చేశారు. ఆ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను అధికారులు బ్లేడ్ ట్రాక్టర్, సిబ్బందితో పరిశుభ్రంగా చేయించారు. దీంతో ఆవరణ అంతా శుభ్రంగా మారింది .పోతిరెడ్డి పల్లిలో..ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పా పనులు చేశారు. ఆ గ్రామంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యటించి, వెంటనే పరిశుభ్రత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు రోడ్ల వెంట, వీధుల్లో పారిశుధ్య పనులు, చెత్తా చెదారం తొలగించారు. అంగన్వాడీ విద్యార్థుల సౌకర్యార్థం తాత్కాలికంగా గ్రామపంచాయతీ భవనంలోని ఒక గదిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు కేటాయించారు. దీంతో అంగన్వాడీ కేంద్రాన్ని జీపీ భవనంలోని గదిలోకి తరలించారు. విద్యార్థులకు సౌకర్యాలు ఉన్న గది అందుబాటులోకి వచ్చింది. విద్యార్థులహర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ కళాశాలు,పాఠశాల మరమ్మతులకు నిధులు విడుదల

### హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు అధ్యాపకులు



వేములవాడ (జనంసాక్షి) :వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ కళాశాలు ,పాఠశాల మరమ్మతులకు నిధులు విడుదలకు ఉత్తర్వులు జారీ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలకు 1 కోటి 35 లక్షలు ఇందులో చందుర్తి కేజీబీవీకి 58 లక్షలు, కోనరావుపేట 56 లక్షలు రుద్రంగి 8 లక్షలు,వేములవాడ రూరల్ 8 లక్షలు, వేములవాడ అర్బన్ 5 లక్షలు, సర్వ శిక్ష నిధులు, రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 36 లక్షల 90 వేలు, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 24 లక్షల 15 వేలు,కొనరావుపేట 19 లక్షలు, చందుర్తి 18 లక్షల 47 వేలు మొత్తం 96 లక్షల 62 వేల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో ఆయా కళాశాలల్లో, పాఠశాలలో బిల్డింగ్ మరమ్మతులకు, విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు, పారిశుధ్యల అవసరాలకు వినియోగించుకోనున్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కళాశాల సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.పాఠశాలల్లో,కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్రాల సుధాకర్

మెట్ పల్లి, సెప్టెంబర్ 4,(జనం సాక్షి)డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పట్టణానికి చెందిన గుర్రాల సుధాకర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకున్నారు. మల్లాపూర్ మండలం ఫ్యాక్టరీ చిట్టాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుర్రాల సుధాకర్ కు మండల వనరుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. దామోదర్ రెడ్డి సన్మానించి అవార్డును అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ అవార్డును అందుకోవడం పట్ల మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1992, 1993 పదవతరగతి విద్యార్థులు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ. సంబరాలు జరుపుకున్నారు.



## నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



చొప్పదండి, సెప్టెంబర్ 4( జనం సాక్షి ):చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జరగనున్న వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనస భ్యులు మేడిపల్లి సత్యం పరిశీలించారు. అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించి, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయంఅందించారు.కార్యక్రమంలోమండలకాంగ్రెస్‌నాయకులుపాల్గొన్నారు.

## మానసిక ఉపశమనం కోసం విహార యాత్రలు చేయాలి : తహసీల్దార్ తూమ్ రవీందర్

రామగుండం, జనంసాక్షి :రెవెన్యూ అధికారులు నిత్యం పని ఒత్తిడిలో బిజీగా ఉంటారని. మానసిక ఉపశమనం కోసం విహార యాత్రలు. ఆధ్యాత్మిక కేంద్రాలు అప్పుడప్పుడు సందర్శించాలని. అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయ అధికారులు. సిబ్బందితో కలిసి మానసిక ఉపశమనం కోసం. విధులు ముగిసిన అనంతరం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు. ఈ విహార యాత్రలో డిప్యూటీ తహసీల్దార్ మాల్యాల తిరుపతి. ఆర్ఐ లు శ్రీమాన్. రమేష్. సిబ్బంది ఉన్నారు.

## పశు పోషకులు పశువులను బయట వదలవద్దు

### జిల్లా పశు వైద్యాధికారి విజయభాస్కర్



రామగుండం, జనంసాక్షి :రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు.గ్రామీణ ప్రాంతాలలో పశువులను పోషించే పశు పోషకులు పశువులను ఇంటి ఆవరణలోనే ఉంచాలని.వీధులలోకి వదల వద్దని జిల్లా పశు వైద్యాధికారి విజయ భాస్కర్ పశు యజమానులకు సూచించారు. జిల్లా పశు వైద్యాధికారిగా రెండు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టి. గురువారం మొదటి సారి రామగుండం పట్టణంలోని పశువుల అస్పత్రిని సందర్శించి అస్పత్రి లోని రికార్డులను పరిశీలించి. నియోగకవర్గ పరిధిలోని పశువుల సంఖ్యను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. వీదులలో తిరిగే పశువులకు శరీరంపై దద్దుర్లు. వివిధ రకాల వ్యాధులు సోకుతున్నాయని. పశువుల యజమానులు జాగ్రత్తలు పాటించకుంటే. ఒక పశువు నుండి మరో పశువుకు వ్యాధి సంక్రమించే అవకాశం ఉంటుందని అన్నారు. పశువుల ఒంటిపై దద్దుర్లు కనిపించిన. ఇతర వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే పశువుల అస్పత్రికి తీసుకువచ్చి పశువులకు చికిత్స చేపించాలని తెలిపారు. అయన వెంట వెటర్నరీ అసిస్టెంట్ దొంగరి చెంద్ర శేఖర్. సిబ్బంది ఉన్నారు

# కార్మికుల హక్కుల సాధనలో ఏఐటియుసి ముందుంటుంది

## ఏఐటియుసి లో చేరిన ఓసిపి.5 ఉద్యోగులు




**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి లో కార్మికుల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమం కోసం ఏఐటియుసి ముందుంటుందని, కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్షలు చేస్తూ కార్మికుల ను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని విమర్శలు చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 చెందిన ఉద్యోగులు సామెల సుధాకర్ (ఫిట్టర్), తోట లక్ష్మయ్య (జనరల్ అసిస్టెంట్), మంథని మల్లేష్ ( జనరల్ అసిస్టెంట్) లు ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి కామ్రేడ్ గుర్రం ప్రభుదాస్ ఆద్వర్యంలో ఏఐటియుసి లో చేరిన సందర్భంగా ఎల్లా గౌడ్ వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సింగరేణి లో 1942 లో ఆవిర్భవించిందని, ఇది కార్మికులు తమ హక్కులను సాధించుకోవడం కోసం ఏర్పాటు చేసుకున్న మొట్టమొదటి కార్మిక సంఘం అని ఆయన అన్నారు. ఏఐటియుసి నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం అనేక పోరాటాలు, సమ్మెలు చేసి హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి కి ఉందని ఆయన అన్నారు .అదే విధంగా సింగరేణి లో గత పది సంవత్సరాలుగా అధికారం లో ఉన్న టిబిజికెఎస్ యూనియన్ రాజకీయ జోక్యం, పైరవీల వల్ల కార్మికుల సమస్యలు పరిష్కారం కాక పెండింగ్ లో ఉండడం వల్ల ఏఐటియుసి యూనియన్ కార్మికుల పక్షాన నిలబడి సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు పెట్టాలని ఇతర యూనియన్ లు యాజమాన్యం సంకలో సొచ్చి అడ్డుకున్న ఏఐటియుసి కోర్టు కు వెళ్లి సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు పెట్టించడం జరిగిందని ఆయన అన్నారు. ఏఐటియుసి 2023 లో జరిగిన ఎన్నికల్లో ఏడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి యాజమాన్యం దాదాపు పది నెలలు ఆపి సెప్టెంబర్ 2024 లో గుర్తింపు పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఏఐటియుసి వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిపే స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు నిర్వహించాలని యాజమాన్యం కు లేఖ రాయడం జరిగిందని ఆయన అన్నారు. యాజమాన్యం 2024 నవంబర్ లో, మార్చి 2025 మరియు జూన్ 2025 లో నిర్వహించిన సమావేశాల్లో కార్మికుల కు చెందిన అనేక సమస్యల్ని పరిష్కరించాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు ఒప్పుకుందని, మరి కొన్ని కమీటీలు వేసి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని, కొన్ని సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించేటివి ఉన్నాయని వాటిని కూడా ప్రభుత్వం దృష్టికి సింగరేణి యాజమాన్యం తీసికెళ్ళి పరిష్కారం చేయాలని కోరడం జరిగిందని, ముఖ్య మైన సమస్యలగు స్వంత ఇంటి పథకం అమలు, మారుపేర్లు, విజిలెన్స్ సమస్యల పరిష్కారం, ఆదాయపు పన్ను, కొత్త గనులు రావడం కోసం తదితర అంశాలపై ప్రభుత్వం పై, యాజమాన్యం పై గుర్తింపు సంఘం గా ఏఐటియుసి ఒత్తిడి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి కార్మికుల కు చేస్తున్న పనులను చూసి ఓర్వలేక పస లేని ఆరోపణలు, విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు. ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన సంఘం అని, కార్మికుల హక్కుల సాధన లో గత ఎనబై సంవత్సరాల కు పైగా ఎందరో నాయకులు అనేక పోరాటాలు చేసి తమ జీవితాలను త్యాగం చేయడం వల్ల వారి వారసత్వం లో అనేక మంది నాయకులు కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ ఏఐటియుసి ని ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు చేరిన వారికి కండువాలు కప్పగా, నాయకులు గండి రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక కృష్ణవేణి పాఠశాల అడ్డగుంటపల్లి లో ముందస్తుగా తేదీ గురువారం రోజున ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని కృష్ణవేణి పాఠశాల లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల ను సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది తదంతరం ప్రతి తరగతి కి వెళ్ళి విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఏ విధంగా పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారు వీక్షించడం జరిగినది.డైరెక్టర్ శ్రీ శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ గురుబ్రహ్మ ,గురువిష్ణు, గురుదేవో మహేశ్వర లి అని గురువు మహోన్నతాన్ని గురించి తెలియజేయడం జరిగినది. ఏ విధంగానైతే లిరైతులిమన ఆకలిని తీరుస్తాడో అదేవిధంగా ఒక లిఉపాధ్యాయుడులిలిమన జీవితాన్నే నిర్మిస్తాడు. అని తెలియజేయడం జరిగినది. ప్రతి విద్యార్థి వారి గురువులను పాదాభివందనాలు చేసి వారి నుండి దీవెనలను తీసుకొని విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగినది.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగినది.

ఇంతటి మహోన్నతమైన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## ఎంపీ నిధులతో గౌడ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



**బోయిన్ పల్లి సెప్టెంబర్ 04 (జనం సాక్షి)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ గౌడ కుల సంఘ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు కేటాయించిన సందర్భంగా గురువారం రోజున మండలం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఎంపీ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కుల సంఘ నాయకులు, విలాసాగర్ బిజెపి నాయకులు పసికంటి వెంకటేష్, , సుంకపాక ప్రభు, సుంకపాక చక్రవర్తి, రేగుల రమేష్, బిజెపి మాజీ మండల ఆధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, బిజెపి సీనియర్ నాయకులు పెల్లి రాజు, పాల్గొన్నారు

# డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 04 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ముందస్తు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యా యులకు సన్మానం చేసి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మరాజిరెడ్డి గారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి గొప్పతనం గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , పద్మ జోష్న ,జ్యోతిరాణి, శంకరయ్య, లక్ష్మణ్, యాదగిరి, రాజిరెడ్డి, ఆనందం, రవీందర్ , గోవర్ధన్, బాల్ లింగం, శ్రీనివాస్, బిక్షపతి, మరియు వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు



## కురుమ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి ఆలయ భూమి పూజ

**మెట్ పల్లి, సెప్టెంబర్ 4,(జనం సాక్షి)**మెట్పల్లి పట్టణ శివారులో గల గుండు గుట్ట సమీపంలో కురుమల ఆరాధ్య దైవమైన మహంకాళి ఆలయానికి మెట్పల్లి పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.ఇట్టి పూజా కార్యక్రమంలో పూదరి నర్సాగౌడ్, కురుమ సంఘ సభ్యులు పాల్గొన్నారుఈ సందర్భంగా కుల సభ్యులందరూ నర్సా గౌడ్ కి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘ అధ్యక్షులు కోట రమేష్ కోట మహేష్ .కోరే కోట సాయన్న .కోట శ్రీనివాస్ .గడ్డం మల్లేష్ .కోట కుమార్. గడ్డం మల్లేష్. కోరే గంగారం కోట చిన్న నరసింహులు, కుల సంఘ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో...

## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**బోధన్, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) :** బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో భారీ వర్షాలకు శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్ వల్ల ముంపుకు గురైన బోధన్ మండలం హంగర్గ గ్రామంలోని వరద బాధితలకు బోధన్ కాంగ్రెస్ నాయకులు గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ మేరకు టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ ఆధ్వర్యంలో వరద బాధితులకు బియ్యం, పప్పులు, గోధుమ పిండి, రవ్వ, మిర్చిపొడి మరియు మంచినూనె మొదలయినవి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్, బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావ్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ పటేల్, పోత రెడ్డి, మద్ది సుదర్శన్, సంజీవ్ రెడ్డి, ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు నిర్మాతలు గురువులు

## మండల విద్యాశాఖాధికారి కేతిరి దామోదర్ రెడ్డి

**మల్లాపూర్ సెప్టెంబర్4 ( జనం సాక్షి)** మండల కేంద్రంలోని ఎంఆర్సీ లో నిర్వహించిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ఉత్తమ సేవలు అందించిన మండల ఉపాధ్యాయులను మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి , ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ రమేష్ లు సత్కరించి ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాతలు గురువులు అన్నారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల విభాగం వి. రామచంద్రరావు జడ్పిహెచ్ఎస్ ముత్యంపేట ఎస్. రాఘవేందర్ జడ్పిహెచ్ఎస్ వాల్గొండ భూమేశ్వర్ ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్ టీజీఎంస్,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల విభాగంవి. శ్రీనివాస్ ఎంపీపీస్ మొగిలిపేట స్కూల్ అసిస్టెంట్ విభాగం ఎ. రాజన్న జడ్పిహెచ్ఎస్ రేగుంట , జి. సుధాకర్ జడ్పిహెచ్ఎస్చిట్టాపూర్ ,జె. మధుబాబు జడ్పిహెచ్ఎస్ రాఘవపేట ,ఎం. రాధ జడ్పిహెచ్ఎస్ మొగిలిపేట, పి. శంకర్ ఎంపిప్స్ గొర్రెపల్లి , బి. రాజశేఖర్ జడ్పిహెచ్ఎస్ వి.వి రావు పేట, జి కళ్యాణి సీ ఆర్ టీ కేజీబీవీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల విభాగం ఎస్. రాజు ఎంపీపీస్ నడికూడ,ఎస్. గణేశ్ ఎంపీపీస్ , ఇ. భవాని ఎంపీప్స్ పాత దామరాజ్ పల్లిమరియు సుదీర్ఘ కాలంగా మండలంలో సేవలందించి ఏప్రిల్ నెలలో పదవి విరమణ పొందుతున్న జగదీశ్వర్ గారిని ప్రత్యేకంగా సన్మానించారుఅన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సీఆర్పీ లు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# మాచనపల్లి గ్రామంలో హై మాస్ట్ లైట్స్

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో రెండు ప్రధాన కూడల్ల వద్ద హై మాస్ట్ లైట్స్ పనులు ప్రారంభించామని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్ల పల్లి నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని,అడిగిన వెంటనే హై మాస్ట్ లైట్స్ మంజూరు చేయించినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు, ఉపాధ్యక్షులు బోలవేన శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, ఉమ్మడి రవీంద్ర చారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పార్టిలైజర్ షాప్ లోకి చేసిన జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

మల్లాపూర్ సెప్టెంబర్4 ( జనంసాక్షి) మండలంలోని ముత్యంపేట చిట్టాపూర్ సిర్పూర్ మల్లాపూర్ గ్రామాలలో ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డు ఈ పాస్ మిషన్ పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు చేయాలని తెలిపారు. యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. మల్లాపూర్ గ్రామంలో డిజిటల్ పంట నమోదు ను పరిశీలించారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు .అతని వెంట వ్యవసాయ అధికారి లావణ్య వ్యవసాయ విస్తరణ అధికారి. గజానంద్ వంశీ రైతులు లింబారెడ్డి ఆదిరెడ్డి కొప్పుల రవీందర్ మల్లారెడ్డి ఉన్నారు.

# ఎమ్మెల్యే సూచనతో వీధి లైట్లను ఏర్పాటు..



రామగుండం, జనంసాక్షిబీ అంతర్గాం మండలంలోని ఆకనపల్లి గ్రామంలో పలు వీధులలో. వీధి లైట్లు వెలగక పోవటంతో. కాంగ్రెస్ పార్టీ రెండు మండలాల కో ఆర్డినేటర్ గాదె సుధాకర్ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకుపోవటంతో. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం గ్రామంలోని పలు వీదులలో లైట్లు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్. మంతెన మహేందర్. మద్రి రాజ్ కుమార్. మెండే రమేష్. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బోధన్, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) :**

సాలూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బోధన్ ఎమ్మెల్యే శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ అల్లే జనార్దన్, సీనియర్ నాయకులు అల్లే రమేష్, కేజీ గంగారాం, గాండ్ల రాజేశ్వర్, సహకార సంఘం డైరెక్టర్ మన్నే భూమన్న, పద్మారెడ్డి, నర్సిహరెడ్డి, మూర్గే శంకర్,తగ్గేల్లి దేవరావు, కుమ్మన్ పల్లి నరేందర్ రెడ్డి, మెత్రి రవి, గగన్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు..

## నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర..



గోదావరిఖని, జనంసాక్షి :
తాండూర్, మంచిర్యాల, గోదావరిఖని గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం జరిగే, శోభయాత్ర రూట్ ప్రదేశాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం తాండూర్ పెద్ద చెరువు వద్ద, మంచిర్యాల పట్టణం లో నిమజ్జన శోభా యాత్ర జరిగే రూట్, పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం పాయింట్ ను పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ గారు, మంచిర్యాల డీసీపీ భాస్కర్, పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.... మంచిర్యాల జోన్ పరిధిలోలి వినాయక నిమజ్జనం, శోభయాత్ర బందోబస్తు గురించి ఏసీపీలు -03 సీఐ/ ఆర్ ఐ లు -11,ఎస్ఐ /ఆర్ ఎస్ఐ లు ు28, ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు -175, హెూంగార్డ్స్ 65, ఏఆర్,స్పెషల్ పార్టీ సిబ్బంది-30, ట్రాఫిక్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి క్యాడెట్లు -40 మంది, పెద్దపల్లి జోన్ పరిధిలోలి ఏసీపీలు -03 సీఐ/ ఆర్ ఐ లు -08,ఎస్ఐ /ఆర్ ఎస్ఐ లు ు24, ఏఎస్సై/ హెడ్ కానిస్టేబులు ,, పోలీస్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు - 180, హెూంగార్డ్స్ - 32 ఏఆర్,స్పెషల్ పార్టీ సిబ్బంది-30, ట్రాఫిక్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి క్యాడెట్లు -40, ఎస్ అండ్ పిసి సిబ్బంది 100 మంది తో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని లిమంచిర్యాల జోన్ పరిధిలో 2334 పెద్దపల్లి జోన్ పరిధిలో 2524 మొత్తం 4858 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందిలి అని అట్టి విగ్రహాలను ప్రధానంగా కమీషనరేట్ పరిధిలో 47 నిమజ్జన ప్రాంతాలు అందులో మంచిర్యాల జోన్ లో ఎక్కువ విగ్రహాలు రాయపట్నం బ్రిడ్జి గూడెం, గోదావరి పుష్కర ఘాట్ లక్షట్ పేట్, గౌతమేశ్వర టెంపుల్ మంచిర్యాల, ఇంటెక్ వెల్ సీతారాంపల్లి, ఇందారం, గోదావరి బ్రిడ్జి, పెద్ద చెరువు చెన్నూర్, పోచమ్మ చెరువు బెల్లంపల్లి అదేవిధంగా పెద్దపల్లి జోన్ లో గోదావరి బ్రిడ్జ్, మంథని గోదావరి వద్ద, పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ చేరువు లలో నిమజ్జనం చేయడం జరుగుతుందని పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఫ్లాట్ ఫామ్స్, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐ.బి. ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండలిని సందర్శించి సీపీ గారు, కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ, ఎస్ఐ లు, ఇతర ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**పాఠశాల విద్యార్థులకు అన్న ప్రసాదం అందించిన బుర్ర ప్రసాద్ గౌడ్**



మెట్ పల్లి,సెప్టెంబర్ 4,( జనం సాక్షి) వినాయక నవరాత్రి ఉత్సవాలు అనంగానే ప్రతి పల్లెలో పట్టణాల్లో యువత ఒక గ్రూపుగా ఏర్పడి మండపములు ఏర్పరచుకొని వినాయకుని ప్రతిమ ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తారు. కానీ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్లో ప్రతి ఏటా వినాయకుని ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ బుర్ర ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి యేటా వినాయక నవరాత్రులు విద్యార్థులతో పాటు ఘనంగా వినాయకుడుకి పూజలు నిర్వహించడం చాలా సంతోషంగా భావిస్తున్నాని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల భాగంగానే విద్యార్థుల అందరికీ అన్నప్రసాదనం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ బుర్ర ప్రసాద్ గౌడ్, జయశ్రీ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం మండలి ఆధ్వర్యంలో భక్తులకు నిత్య అన్నదానం

ఎడపల్లి, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) :
ఎడపల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ యువజన సంఘం గణేష్ మండలి ఆధ్వర్యంలో భక్తులకు నిత్య అన్నదానాన్ని అందిస్తున్నారు. వినాయకుడిని ప్రతిష్టించిన రోజు నుండి నిమజ్జనం వరకు ప్రతిరోజు అన్నదానంను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వినాయకుడిని భక్తిశ్రద్ధలతో కొలవడంతోపాటు భక్తులకు నిత్య అన్నదానాన్ని అందిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం గణేష్ మండలి నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు.



# సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు..

- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్..
- చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని పిలుపునిచ్చిన సీఎండీ ఎన్.బలరామ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు.




ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు.
ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో సీపీ గౌస్ అలాం రివ్యూ

హుజూరాబాద్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):
హుజూరాబాద్ పట్టణంలో శుక్రవారం జరగబోయే గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ రోడ్డులోని కాకతీయ కెనాల్ వద్ద నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వినాయక కమిటీ నిర్వాహకులు సాఫీగా గణేష్ శోభాయాత్రలు జరుపుకొని వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, హుజురాబాద్



పట్టణ సీఐ కరుణాకర్, రూరల్ సీఐ పులి వెంకట్, జమ్మికుంట టౌన్, రూరల్ సీఐలు రామకృష్ణ, లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య , విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ జరీనా, ఇరిగేషన్ ఏఈ కీర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గురుపూజ దినోత్సవం

**శంకరపట్నం, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో గురుపూజోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో బారత మాజి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి, సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన గురుపూజోత్సవ దినోత్సవ ఉద్దేశ్యం, లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్బంగా ప్రభాకర్ మాట్లాడుతూ – నిజానికి ఉపాధ్యాయుడే సామాజిక దిక్సూచిగా భావితరాలను తీర్చిదిద్దే బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలంతో ఆనందకర వాతావరణాన్ని సంతరించుకుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జిఎం కాలనీలో అన్నప్రసాద వితరణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక జిఎం కాలనీ శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో లక్ష్మి గణపతి హెూమం, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్. కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కుమార్ కు ఆలయ కమిటీ సభ్యుల సన్మానం చేశారు. అనంతరం స్థానిక బస్తిలో జరిగిన మరో కార్యక్రమంలో పాల్గొని ప్రతేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ,ఆలయ కమిటీ అధ్యక్షులు గుండబోయిన వెంకన్న, పోలేరాజు,కొమ్ము కుమార్,గుండెబోయిన భూమయ్య,కొమురవెల్లి విశ్వనాధ్, రాదండి శ్రీనాథ్, గుండబోయిన సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చొప్పదండి ,సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**
చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొడుపునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 18 మంది ఉపాధ్యాయులను అభినందించి సన్మానం చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, హెడ్ మాస్టర్ శ్రీనివాస్, చైర్మన్ చింతల రవి, సెక్రటరీ సిరిపురం రాజు, ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పెద్ది లక్ష్మీకాంతం, సభ్యులు గొల్లపల్లి నరేష్, తాటిపెల్లి శివ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయంలో అన్నదానం..



గోదావరిఖని, జనంసాక్షి
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్జీ-1 జియం కార్యాలయంలో అన్నధానా కార్యక్రమం నిర్వహించారు.
ఆర్జీ-1 జియం కార్యాలయం నందు నెలకొల్పిన శ్రీ గణపని నవరాత్రి దినోత్సవాల సందర్భముగా వినాయక మండపం వద్ద అన్నదానా కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జిఎం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేకపూజా కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించటం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ జీఎం ఆఫీస్ లోని అధికారులు ఉద్యోగులు కలిసి మెలసి 9 రోజులు గణపతి దేవునికి వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించటం అనందదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు, ఎజియం సివిల్ నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ రమేష్, డిజియం ఫైనాన్స్ దనలక్ష్మీ బాయి, పర్చేజ్ అధికారి అజ్మీరా భీమా, వీరా రెడ్డి, హనుమంత రావు, ఇజ్జగిరి రాజు ఎఐటియుసి పిట్ సెక్రటరి ఆలయ కమిటి సభ్యులు వూట్ల దేవాచారి, ఇందూరి సత్యనారాయణ, బాసబోయిన పద్మ, కంచర్ల రమేష్, పల్లె సంతోష్, యం తిరుపతి, ఇండ్ల ఓదెలు, సంపత్, రాజ్ కుమార్ ఇతర అధికారులు మరియు జియం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు కుర్చీల వితరణ

**సదాశివ నగర్ సెప్టెంబర్4( జనం సాక్షి)**
మండలంలోఉత్నూర్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు యాచారం గ్రామానికి చెందిన శ్రీరామ్ అనే ప్రధానోపాధ్యాయులు సుమారు 10000/- పదివేల రూపాయల విలువ కలిగిన చిన్న పిల్లల కుర్చీలను ఇతరుల చేశరు ఈ సంధర్భంగా శ్రీరాం మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల కు సేవ చేసే అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్య క్రమంలో %ూూ్రాజ% అధ్యక్షురాలు శ్రీమతి బాలం బాయి, పాఠశాల ప్రధోపాధ్యాయుడు చాంద్, స్రవంతి, అశోక్ కుమార్, సదానంద,వర్మ, బాపు రెడ్డి , గంగారాం, మహేష్, శేఖర్, జ్యోతి.తదితరులు పాల్గొన్నారు.

